Follow: @ANNTELUGU

ANN తెలుగు

REGISTERED NUMBER APTEL/2014/58382

08-01-2026

# మహా పత్రిక

తిరుపతి, హైదరాబాద్ | సంపుటి- 23 | సంచిక- 14 | పేజీలు-04 | వెల-రూ.6

PUBLISHED FROM TIRUPATI | HYDERABAD | గురువారం | WWW.EPAPER.MAHAADAILY.COM




## గిరిజన గడ్డపై క్రీడా వైభవం

### అట్టహాసంగా అండర్–17 జాతీయ కబడ్డీ పోటీలు

- ప్రారంభించిన మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క
- గిరిజన ప్రాంతంలో జాతీయ స్థాయి పోటీలు రాష్ట్ర ప్రభుత్వ క్రీడా విధానానికి నిదర్శనం
- క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**మహా,పినపాక:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారుమూల ఏజెన్సీ ప్రాంతం పినపాక మండలం ఏడుల్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో 69వ ఎస్ జి ఎఫ్ అండర్-17 బాలుర జాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి,

మిగతా 4లో

**టాప్ న్యూస్**

### తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

- 20 మందికి ట్రాన్స్ ఫర్లు, పోస్టింగ్‌లు


02




### మోదీ కేబినెట్ ప్రక్షాళన ఫిక్స్

- పార్లమెంట్ సమావేశాలకు ముందే
- రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు?
- ఏపీ, తెలంగాణలో మార్పులు

02



### అజారుద్దీన్ సేఫ్

- ఖాళీ అయిన ఎమ్మెల్సీ నుండి బరిలోకి?

02



# సిట్.. స్పీడ్


## సజ్జనార్ దూకుడు


- సీఎం సోదరుడు కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు
- మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలకు నోటీసులు
- ఎమ్మెల్యే మాధవరం తనయుడు, ఎమ్మెల్సీ నవీన్ తండ్రి విచారణ
- సిట్ చేతిలో కీలక ఆధారాలు.. పేలనున్న పొలిటికల్ బాంబులు

“ ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో దూకుడు ప్రదర్శిస్తున్న సిట్ ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు ఇస్తోంది. సిటీ సీపీ సజ్జనార్ నేతృత్వంలో కొత్త సిట్ ఏర్పాటు చేయగా ఈ దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును విచారించిన సిట్ ఇప్పుడు రాజకీయనాయకులపై ఫోకస్ పెట్టింది. గురువారం సీఎం సోదరుడు కొండల్ రెడ్డి విచారణకు రావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. గురువారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిట్ కార్యాలయానికి విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. 2024కు ముందు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో ఆయన సోదరుడు కొండల్ రెడ్డి ఫోన్ కూడా ట్యాప్ అయినట్లుగా సిట్ అధికారులు విచారణలో గుర్తించారు. ఈ మేరకు ఆయనను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.

- మహా, హైదరాబాద్

వివరాలు 2లో



## తెలంగాణ సమగ్రాభివృద్ధికి జాగృతి బ్లూప్రింట్

- పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం - సంపూర్ణ అధ్యయనం సహా అన్ని కీలక అంశాలపై స్టడీ
- రాజకీయ పార్టీల రాజ్యాంగాల అధ్యయనానికి ప్రత్యేక కమిటీ
- ఈనెల 17న జాగృతి స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వనున్న కమిటీలు
- కమిటీల నివేదిక ఆధారంగా ప్రజాక్షేత్రంలోకి జాగృతి వెళ్లేలా నిర్ణయం

వివరాలు 2లో

## తెలంగాణలో కొత్తపార్టీకి స్పేస్ లేదు

### నడుపుడు చాలా కష్టం

- కవిత కొత్త పార్టీ అంశంపై మండలి ఛైర్మన్ గుత్తా సంచలన వ్యాఖ్యలు
- 'చిరంజీవి, దేవేందర్ గౌడ్‌ల పార్టీలు ఏమయ్యాయో చూశాం కదా
- రాజీనామా చేసిన ఎమ్మెల్సీస్థానానికి ఇప్పట్లో ఎన్నిక జరగదు



**హైదరాబాద్, మహా :** తెలంగాణలో కొత్త రాజకీయపార్టీకి స్పేస్ లేదని, పార్టీని పెట్టుడు ఈజీ కానీ నడుపుడు నిలబెట్టుడు చాలా కష్టం అని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చనున్న కవిత నిర్ణయంపై శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త పార్టీ స్థాపించి నిలబెట్టుకోవడం కష్టమని, గతంలో చిరంజీవి, దేవేందర్ గౌడ్ వంటి వారి పార్టీలు స్థాపించి ఎలాంటి అనుభవాలను ఎదుర్కొన్నారో చూశామని గుర్తుచేశారు. కవిత రాజీనామాను వ్యక్తిగత నిర్ణయంగా ఆమోదించినట్లు తెలిపారు. కవిత రాజీనామాకు గల కారణాలు చెప్పలేదు అని తెలిపారు. తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మారుస్తానంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన సంగతి తెలిసిందే. . ఈ క్రమంలో తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కవిత కొత్త పార్టీ అంశంపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించి... మనుగడ సాధించడం కష్టమన్నారు. ఇప్పటికే చాలా రాజకీయ పార్టీలున్నాయని... పార్టీలు పెట్టి నిలబెట్టుకోవడం అంత సులభం కాదన్నారు. గుత్తా సుఖేందర్ రెడ్డి బుధవారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ... 'ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ స్థాపించి... దాన్ని నిలబెట్టుకోవడం సామాన్యమైన అంశం కాదు.

మిగతా 2లో



## ఖమ్మంకు కేటీఆర్

### సీఎం ఇంటికి బీఆర్ఎస్ కార్పోరేటర్లు.. తుమ్మల మార్క్ షాక్

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు షాకిచ్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు కార్పోరేటర్లను రెండు రోజుల క్రితం పార్టీలో చేర్పించిన తుమ్మల.. బుధవారం మరో ముగ్గురు బీఆర్ఎస్ కార్పోరేటర్లను సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి తీసుకెళ్ళి షాకిచ్చారు. ఆధునిక ఖమ్మం రూపశిల్పిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి కావడంతో బీఆర్ఎస్ నేతలంతా తుమ్మల గొడుగు కింద పనిచేసేందుకు ముందుకు వస్తున్నారు. 40మంది కార్పోరేటర్లు సీఎం ఇంటికి వెళ్ళగా, తుమ్మల నాయకత్వంలో ఖమ్మం నగరాన్ని నెంబర్ వన్ గా నిలుపుతామని, కార్పోరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని సీఎంకు హామీనిచ్చారు. బీఆరెస్ నుంచి కాంగ్రెస్ కార్పోరేటర్లు దనియాల రాధ, తోట ఉమారాణి, రుద్రగాని శ్రీదేవి లు చేరారు. సీఎంను మర్యాదపూర్వకంగా ఇటీవల బీఆరెఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన కార్పోరేటర్లు సీహెచ్ లక్ష్మి, జి. చంద్రకళ, డి. సరస్వతి, అమృతమ్మ, ఎం. శ్రావణి లు కలిశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, తుమ్మల యుగంధర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సర్కారును నడిపేదే ఖమ్మం అని, ఖమ్మం కు ఏం కావాలన్నా సిద్ధమని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. ఓవైపు కేటీఆర్ ఖమ్మంకు హంగూఆర్భాటాలతో వెళ్ళగా, ఆ పార్టీ కార్పోరేటర్లను పార్టీలో చేర్చుకుని తుమ్మల తన రాజకీయ చాణక్యాన్ని ప్రదర్శించారు.



### తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడిగా ఉత్తమ్

**హైదరాబాద్, మహా:** త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఏఐసీసీ సీనియర్ పరిశీలకులుగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నియమించారు. తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల సీనియర్ పరిశీలకులుగా ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియమించారు.

## నీళ్లపై రాజకీయాలు సరి కాదు

### పోటాపోటీగా మాట్లాడొద్దు

- కృష్ణా, గోదావరి నదుల అనుసంధానంపై తెలంగాణతో చర్చలకు సిద్ధం
- పోలవరం ప్రాజెక్టు వద్ద చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

**ఏలూరు, మహా :** నీళ్లపై రాజకీయాలు చేయడం మంచిది కాదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. బుధవారం పోలవరం ప్రాజెక్ట్‌ను

మిగతా 2లో





### ఎఎన్ఎన్- మహా క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి

**మహబూబాబాద్, మహా:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎఎన్ ఎన్ ఛానల్ మహా పత్రిక క్యాలెండర్ ను ఐజేయు జాతీయ అధ్యక్షులు, ప్రెస్ అకాడమి ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, జిల్లా నాయకులు దేశబోయిన విజయకుమార్, టీయూడబ్ల్యూజె గూడూరు మండల అధ్యక్షులు సల్మాన్ పాష, తదితరులు పాల్గొన్నారు.


### హైదరాబాద్ గచ్చిబౌలిలో డ్రగ్స్ పార్టీ క్రాక్‌డౌన్.. 12 మంది అరెస్ట్

02

## మున్సిపల్ ఎన్నికలపై కసరత్తు

### ఎస్ఈసీ కీలక ప్రకటన

**హైదరాబాద్, మహా :** రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించింది. ఈ ఎన్నికల సన్నద్ధతపై కసరత్తు చేస్తోంది. దీనిపై బుధవారం జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉన్నతాధిరులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనవరి 12లోగా ఓటర్ల తుది జాబితా ప్రచురించాలని ఈ సందర్భంగా ఆయా అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. అలాగే జనవరి 13న టీ పోల్ యాప్‌లో పోలింగ్ స్టేషన్ల ముసాయిదా జాబితా అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేసింది. ఇక.. జనవరి 16న పోలింగ్ స్టేషన్ల వారీగా.. ఫొటోలతో కూడిన తుది ఓటర్ల జాబితా ప్రచురించాలని సూచించింది.



# సిట్.. స్పీడ్

**హైదరాబాద్ మహా:** ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో దూకుడు ప్రదర్శిస్తున్న సిట్ ట్విస్ట్ ల మీద ట్విస్ట్ లు ఇస్తోంది. సిటీ సీపీ సజ్జనార్ నేతృత్వంలో కొత్త సిట్ ఏర్పాటు చేయగా ఈ దర్యాప్తు బృందం దూకుడుగా వెళ్తోంది. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును విచారించిన సిట్ ఇప్పుడు రాజకీయనాయకులపై ఫోకస్ పెట్టింది. గురువారం సీఎం సోదరుడు కొండల్ రెడ్డి విచారణకు రావాలని సిట్ నోటీసులు ఇచ్చింది. గురువారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిట్ కార్యాలయానికి విచారణకు హాజరు కావాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. 2024కు ముందు రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో ఆయన సోదరుడు కొండల్ రెడ్డి ఫోన్ కూడా ట్యాప్ అయినట్లుగా సిట్ అధికారులు విచారణలో గుర్తించారు. ఈ మేరకు ఆయనను విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.

**విచారణలో దూకుడు**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావుకు సిట్ నోటీసులు జారీచేసిన గంటల వ్యవధిలోనే మరో ఇద్దరు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు సిట్ నోటీసులు ఇచ్చింది. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలకు నోటీసులు ఇచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు తమ ఎదుట విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. నవీన్ రావు తండ్రి కొండల్ రావుకు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొడుకు సందీప్ రావును బుధవారం విచారణకు పిలిచిన సిట్ ఆ వెంటనే బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడం సంచలనంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావును గత ఆదివారం సుదీర్ఘంగా 8 గంటలకు పైగా ప్రశ్నించిన అధికారులు ఆయన నుంచి కీలక సమాచారాన్ని రాబట్టారు. ఆయన ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్ , చిరుమర్తి లింగయ్య ను ప్రశ్నించబోతుండటం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. ఈ ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలను గతేడాది సిట్ ప్రశ్నించింది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ అడిషనల్ ఎస్పీ మేకల తిరుపతన్న ఫోన్ లో జైపాల్ యాదవ్ కు సంబంధించిన లింక్ దొరికిందన్న ఆధారాలతో గతంలో సిట్ జైపాల్ యాదవ్ ను విచారించింది. ఇక తన ప్రత్యర్థుల ఫోన్లు ట్యాప్ చేసి నిఘా ఉంచారన్న ఆరోపణలతో గతంలోనే చిరుమర్తికి పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించారు. గతంలో విచారణ ఎదుర్కొన్న జైపాల్ యాదవ్, చిరుమర్తిని మరోసారి సిట్ నోటీసులు ఇవ్వడంతో త్వరలో ఈ కేసులో పొలిటికల్ బాంబులు పేలనున్నాయనే చర్చ జరుగుతోంది. హైదరాబాద్ సిటీకి సంబంధించి నవీన్ రావు అత్యంత కీలకం కాగా, చిరుమర్తి లింగయ్య దీనిని వినియోగించుకుని ప్రత్యర్థులను ముప్పతిప్పలు పెట్టినట్లు ప్రచారముంది. జనవరి 16నాటికి సిట్ విచారణను కొలిక్కితెచ్చి సుప్రీంకోర్టుకు నివేదిక అందించే అవకాశాలున్నాయి.

**కవిత భర్తను కూడా పిలిచే అవకాశం**

ఫోన్ ట్యాపింగ్ ఎపిసోడ్ లో కీలకనేతలకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉందన్న ప్రచారం ఉంది. కల్వకుంట్ల కవిత భర్త అనిల్ కుమార్ ను కూడా సాక్షిగా విచారణకు పిలిచి వాంగ్మూలం తీసుకునే అవకాశమున్నట్లు తెలుస్తోంది. హరీష్ రావు విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించలేదు. కేటీఆర్ కు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం కనబడుతోంది.

## తెలంగాణ సమగ్రాభివృద్ధికి

# జాగృతి బ్లూప్రింట్

- **పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం - సంపూర్ణ అధ్యయనం సహా అన్ని కీలక అంశాలపై స్టడీ**
- **రాజకీయ పార్టీల రాజ్యాంగాల అధ్యయనానికి ప్రత్యేక కమిటీ**
- **ఈనెల 17న జాగృతి స్టీరింగ్ కమిటీకి నివేదిక ఇవ్వనున్న కమిటీలు**
- **కమిటీల నివేదిక ఆధారంగా ప్రజాక్షేత్రంలోకి జాగృతి వెళ్లేలా నిర్ణయం**



**హైదరాబాద్, మహా :** రెండు దశాబ్దాలుగా తెలంగాణ సాంస్కృతిక వికాసానికి, చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణకు, వివిధ వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోన్న తెలంగాణ జాగృతి రాష్ట్రంలోని అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అడుగులు వేయనున్నది. తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రూపొందించడంలో నిమగ్నమయ్యింది. జాగృతి జనం బాటలో భాగంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్తోన్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితకు ఉద్యమకారులు, వివిధ వర్గాల ప్రజల నుంచి తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వం అవసరమని సూచనలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రస్ఫుటింపజేసేలా రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్వీయ రాజకీయ శక్తిగా నిలుస్తామని కవిత స్పష్టం చేశారు. జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మంగళవారం సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై చర్చించింది. ప్రజాస్వామిక పద్ధతిలో అన్నివర్గాల ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేస్తూ కమిటీలు ఏర్పాటు చేసి వాటి నివేదికల ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో జాగృతి ముఖ్య నాయకులు బుధవారం సమావేశమై ''పుష్కరకాల తెలంగాణ రాష్ట్రం - సంపూర్ణ అధ్యయనం'' సహా 30 కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని, రాష్ట్రంలోని వివిధ రాజకీయ పార్టీల రాజ్యాంగాలను స్టడీ చేసి జాగృతికి ప్రజాస్వామ్యబద్ధమైన, పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించడానికి న్యాయ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశారు. విద్యా, వైద్యం, ఉపాధి, రైతు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ సాధికారత, కార్మిక, సింగరేణి, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, లిటరేచర్, హిస్టరీ – హెరిటేజ్, ఎంప్లాయిస్, టీచర్స్, మహిళా సాధికారత, శిశు సంక్షేమం, యూత్ ఎంపవర్మెంట్, ఆన్ లైన్ కంటెంట్ , ఉద్యమకారుల సంక్షేమం, ఇరిగేషన్, బడ్జెట్ ఎనాలిసిస్, మైనార్టీల సాధికారత, వలస (గల్ఫ్) కార్మికుల సంక్షేమం, స్టూడెంట్స్, రెవెన్యూ రిఫార్మ్స్ విభాగాల్లో విద్యావంతులు, నిపుణులతో కమిటీలు ఏర్పాటు చేశారు. ఒక్కో కమిటీలో ముగ్గురు నుంచి నలుగురు సభ్యులను నియమించారు. ప్రతి కమిటీలో విధిగా విద్యావంతులైన మహిళా నాయకులకు అవకాశం ఇచ్చారు. కమిటీల బాధ్యులు రానున్న పది రోజుల పాటు వారికి అప్పగించిన రంగాల్లో రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందిస్తారు. తమ నివేదికలను ఈనెల 17వ తేదీన జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్.రూప్ సింగ్ అధ్యక్షతన నియమించిన స్టీరింగ్ కమిటీకి సమర్పిస్తారు. స్టీరింగ్ కమిటీ నివేదిక పై జాగృతి రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గం మరోసారి సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై అందరి అభిప్రాయలను పరిగణలోకి తీసుకుని ఒక నిర్ణయానికి రానుంది.

## గిరిజన గడ్డపై

# క్రీడా వైభవం



(మొదటిపేజీ తరువాయి)

మంత్రి సీతక్క లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, “తెలంగాణ గడ్డపై, ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వ క్రీడా విధానానికి నిదర్శనం. ముఖ్యమంత్రి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల నుంచే ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. కబడ్డీ వంటి సంప్రదాయ క్రీడలు యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావనను పెంపొందిస్తాయి. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా అండగా నిలుస్తుంది అని తెలిపారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ “గిరిజన ప్రాంతాల్లో క్రీడలు అభివృద్ధి చెందితే అక్కడి యువతకు సరైన దిశ లభిస్తుంది. ఏడూర్ల బయ్యారంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు జరగడం ఇక్కడి విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశలు నింపుతుంది. క్రీడలు గెలుపు-ఓటమికే పరిమితం కావు... అవి జీవితానికి అవసరమైన క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నేర్పుతాయి. తెలంగాణ ప్రభుత్వం గిరిజన యువత ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడలకు పెద్దపీట వేస్తోంది” అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ “గిరిజన ప్రాంతమైన పినపాక నియోజకవర్గంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం మా ప్రాంత ప్రజలకు గర్వకారణం. ఇది కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదు... గ్రామీణ యువతలో దాగి ఉన్న అపారమైన ప్రతిభకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చే గొప్ప వేదిక. గతంలో ఇలాంటి పెద్ద క్రీడా పోటీలు నగరాలకే పరిమితమయ్యేవి. కానీ నేడు తెలంగాణ ప్రభుత్వం గిరిజన, మారుమూల ప్రాంతాలను కూడా క్రీడా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తోంది. క్రీడల్లో క్రమశిక్షణ, కష్టపాటు, పట్టుదల ఉంటే గ్రామం నుంచే దేశాన్ని శాసించే క్రీడాకారులు తయారవుతారు. పినపాక నియోజకవర్గంలో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, మైదానాలు, ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు నా వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇస్తున్నాను. రేపటి రోజుల్లో ఇక్కడి నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ జెండా ఎగరవేసే క్రీడాకారులు రావాలని ఆకాంక్షిస్తున్నాను” అని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటేల్ , ఎస్పీ రోహిత్ రాజు , ఐటీడీఏ పీఓ రాహుల్ పీడీ వీరన్న ,పోలేబొయిన అనిల్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ , క్రీడా అధికారులు, టీ పీ సీ సీ మెంబర్ చంద సంతోష్ , కాంగ్రెస్ పార్టీ పినపాక ,కరకగూడెం మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం గౌడ్, సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, సర్పంచులు, ఉపసర్పంచులు,నాయకులు గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, పినపాక నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీల నిర్వహణకు కంది సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ నుండి కంది సుబ్బారెడ్డి , వారి తనయుడు విశ్వ భారత్ రెడ్డి అవసరమైన సహకారం అందించినందుకు ఈ సందర్భంగా నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణలో కొత్తపార్టీకి స్పేస్ లేదు

(మొదటిపేజీ తరువాయి)

గతంలో చిరంజీవి, దేవేందర్ గౌడ్ పార్టీలు పెడితే ఏమయ్యాయో చూశాం కదా’ అన్నారు. అలానే కవిత రాజీనామాపై స్పందిస్తూ... రాజీనామా 'ఇన్‌పర్సన్' (వ్యక్తిగతంగా) ఇస్తే ఆమోదం తెలుపుతామన్నారు. సభ్యులు కాకుండా ఇతరులు ఇస్తే ఆమోదం తెలపలేమన్నారు. కవిత ఇన్‌పర్సన్ ఇచ్చారు. అందుకే ఆమోదం తెలిపాను," అన్నారు గుత్తా సుఖేందర్ రెడ్డి. ‘ముందుగా ఆమె తన పీఏ ద్వారా రాజీనామా పంపారు. దీని గురించి మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. ఇలా చేస్తే రాజీనామా ఆమోదించలేము అన్నారు. ఆ తర్వాత ఆమె నేరుగా కలిసి రాజీనామా ఆమోదించాలని కోరారు. అలానే తనకు ఒక్కసారి మాట్లాడే అవకాశం ఇవ్వాలని కోరారు. రాజీనామా చేసే వారి ఎవరికైనా మాట్లాడే అవకాశం ఇవ్వాలి. కవిత విషయంలో కూడా అదే చేశామన్నారు’ గుత్తా సుఖేందర్ రెడ్డి. రాజీనామాకు గల కారణాలను కవిత చెప్పలేదన్నారు గుత్తా. ‘ఆమె రాజీనామాను నేను అడ్డుకోలేను... అది ఆమె వ్యక్తిగత అభిప్రాయం. అయితే ఇటీవలే సెషన్‌కి వచ్చినప్పుడు... ఒకసారి ఆలోచించుకోమని సూచించాను. కానీ కవిత అందుకు అంగీకరించలేదు, తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ఆమె నిర్ణయం మేరకే కవిత రాజీనామాను ఆమోదించాను’అని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే మండలిలో 10 సీట్లు పెరుగుతాయని, అజమాబాద్ విషయంలో గత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుందని, పొల్యూషన్ కంట్రోల్ కోసం ప్రయత్నం చేయడం మంచిదన్నారు.

**ఎన్నిక జరగదు**

కవిత రాజీనామా చేసిన స్థానానికి ఎన్నిక జరగదని గుత్తా షాకిచ్చారు. కవిత రాజీనామా చేసిన స్థానానికి ఇంకా రెండు సంవత్సరాల కాలం ఉందని, ప్రస్తుతం స్థానిక సంస్థల ప్రతినిధులు లేరన్నారు. కాబట్టి కవిత స్థానానికి ఎన్నిక జరగదని గుత్తా అభిప్రాయపడ్డారు.

# మోదీ కేబినెట్ ప్రక్షాళన ఫిక్స్

- **పార్లమెంట్ సమావేశాలకు ముందే రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు?**
- **ఏపీ, తెలంగాణలో మార్పులు**

**ఢిల్లీ, మహా:** ఢిల్లీలో ఏపీ, తెలంగాణ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.కేంద్రం ఫిబ్రవరి 1న 2025 26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుండగా, అంతకు ముందే కేబినెట్ లో మార్పులు జరగవచ్చని చర్చ జరుగుతోంది. త్వరలో జరిగే పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా కేంద్ర నాయకత్వం కీలక నిర్ణయాలకు సిద్ధమైంది. అందులో భాగంగా మోదీ కేబినెట్ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నారు. కొందరు సీనియర్లకు పార్టీ బాధ్యతలు అప్పగించి.. పార్టీ లో కొందరిని ప్రభుత్వంలోకి తీసుకునే ఆలోచన జరుగుతోంది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. వీటికి ముందే ప్రధాని మోదీ తన కేబినెట్ ను ప్రక్షాళన చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలో తమిళనాడు, పశ్చిమ బెంగాల్ తో సహా మరో రెండు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో.. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు బీజేపీ అధినాయకత్వానికి ప్రతిష్ఠాత్మకంగా మారుతు న్నాయి. ఈ రెండు రాష్ట్రాల కు మంత్రివర్గ విస్తరణలో ప్రాధాన్యత దక్కనుంది. తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ అన్నామలైకు కేంద్ర మంత్రి పదవి దాదాపు ఖాయమైంది. జనసేన నుంచి ఇద్దరు ఎంపీలు ఉన్నారు. కాగా అందులో మచిలీపట్నం ఎంపీ బాలశౌరి సీనియర్. నాగబాబును రాష్ట్రంలో కాకుండా కేంద్ర మంత్రిగా పంపించే ప్రతిపాదన పైన పవన్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉత్తరాంధ్ర.. కోస్తా జిల్లాలకు కేంద్ర కేబినెట్ లో అవకాశం దక్కింది. దీంతో, ప్రాంతీయ సామాజిక సమీకరణాల్లో భాగంగా రాయలసీమ నుంచి బీసీ లేదా ఎస్సీ వర్గానికి అవకాశం ఇవ్వాలనేది సీఎం చంద్రబాబు ఆలోచనగా తెలుస్తోంది. ఇందులో చిత్తూరు, హిందూపూర్ ఎంపీల్లో ఒకరికి అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో సీమ నుంచి రెడ్డి వర్గానికి అవకాశం పైనా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి పేరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. కాగా రామ్మోహన్ నాయుడు శాఖ మార్పు పైన చర్చ జరుగుతోంది. విమర్శల నేపథ్యంలో రామ్మోహన్ ను విమానయానం నుంచి తప్పించి మరో శాఖ అప్పగిస్తారని ఢిల్లీవర్గాలు అంటున్నాయి. తెలంగాణకు సంబంధించి కొత్తగా ఒకరికి అవకాశం ఉండొచ్చని చర్చ జరుగుతోంది.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు

**20 మందికి ట్రాన్స్ ఫర్లు, పోస్టింగ్‌లు**

**హైదరాబాద్, మహా:** తెలంగాణ పోలీస్ శాఖలో భారీ మార్పులకు సీఎం రేవంత్ నాంది పలికారు. భారీగా ఐపీఎస్‌లకు స్థాన చలనం కల్పిస్తూ.. బుధవారం రాత్రి పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న నాలుగు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న డీసీపీలను భారీ మొత్తంలో బదిలీ చేస్తూ తెలంగాణ హోంశాఖ ఉత్తర్వులు వెలువరించింది. కొత్తగా ఏర్పాటైన జోన్లతోపాటు.. ఇతర విభాగాలకు కూడా ఐపీఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేస్తూ హోంశాఖ ఉత్తర్వులు వెలువరించింది. మొత్తం నాలుగు కమిషనరేట్ల పరిధిలో కొత్తగా ఏర్పాటైన జోన్లకు 20 మంది ఐపీఎస్‌లను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.

**బదిలీ అయిన ఐపీఎస్‌లు**

సౌత్ రేంజ్ అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్
నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత
స్పెషల్ బ్రాంచ్ జాయింట్ సీపీ విజయ్ కుమార్
కూకట్‌పల్లి డీసీపీగా రితిరాజ్
చేవెళ్ల యోగేశ్ గౌతమ్
మహేశ్వరం జోన్ (ఫ్యూచర్ సిటీ కమిషనరేట్) కె. నారాయణ రెడ్డి
ఎల్బీనగర్ అనురాధ
ఉప్పల్ జోన్ సురేశ్ కుమార్
సికింద్రాబాద్ కె. రక్షిత
కుత్బుల్లాపూర్ ఎన్. కోటిరెడ్డి
చార్మినార్ జోన్ కిరణ్ ప్రభాకర్
శేరిలింగంపల్లి సీహెచ్ శ్రీనివాస్
మల్కాజిగిరి జోన్ శ్రీధర్
ఖైరతాబాద్ జోన్ శిల్పవల్లి
రాజేంద్ర నగర్ శ్రీనివాస్
గోల్కొండ జోన్ చంద్ర మోహన్
జూబ్లీ హిల్స్ జోన్ రమణా రెడ్డి
శంషాబాద్ జోన్ రాజేశ్
షాద్‌నగర్ (ఫ్యూచర్ సిటీ కమిషనరేట్) శిరీష
సిద్దిపేట సీపీ సాధనా రష్మీ పెరుమాళ్

# అధికారంలోకి వచ్చేది బీజేపీయే

**పార్టీని వదిలిన వారు తిరిగి రండి.. బీజేపీ ఎంపీ రఘునందన్ రావు**

**మా తప్పు వల్లే 2023లో రేవంత్ సీఎం అయ్యారు**



**హైదరాబాద్, మహా :** ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అందువల్ల బీజేపీని వీడిన వారు తిరిగి వెనక్కి రావాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మా వైపు నుంచి జరిగిన ఒకటి అర సంఘటనల వల్ల కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది తప్ప ఇది కాంగ్రెస్ బలమో, రేవంత్ రెడ్డి పోరాటమో కాదన్నారు. బీజేపీ అధికారానికి మరో 10 అడుగుల దూరంలో ఉందనగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి వంటి నాయకులు వేర్వేరు కారణాలతో బీజేపీని వీడటంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. బీజేపీ నుంచి కాంగ్రెస్‌కు వలస పోయిన నాయకులకు అక్కడ ఏం గుర్తింపు ఉందో ఓసారి ఆలోచన చేసుకోవాలన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ సమాజం కోసం నిలబడేది బీజేపీ మాత్రమేనని అందువల్ల బీజేపీని వీడి కాంగ్రెస్‌లో చేరిన వారు తిరిగి బీజేపీలోకి రావాలని పిలుపునిచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో పాత కొత్త లీడర్లు అనే మాట ఉండదని కండువా కప్పుకున్న నాటి నుంచే వారు మా కుటుంబమన్నారు. కుటుంబంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుంటామని బీజేపీ పార్టీ సిద్ధాంతాలు ఇష్టపడి పనిచేసేవారినందరిని స్వాగతిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విశ్వాసం పోయిందని, ఇక బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలకు భారం అయిందన్నారు. వాళ్ల సొంత కుటుంబ సభ్యులకే ఆ పార్టీ భారంగా మారింది. అందుకే తలోదారిలో వెళ్తున్నారు. మిగిలింది తెలంగాణకోసం కొట్లాడేది బీజేపీ మాత్రమేనన్నారు.

అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొక్కుబడిగా నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంటే ఇక ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ అసెంబ్లీ సమావేశాలను ఎందుకు బాయ్‌కాట్ చేశారో వారికైనా అర్థమైందా అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఐదు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో నూటికి నూరు శాతం విఫలమైందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు ముందు మా సార్ లేస్తే ఎలా ఉంటుందో చూడాలన్నారు. కానీ సభ అయిపోయినా సార్ ఇంకా లేవలేదు, సభకు రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ అంటేనే నీళ్లు, నిధులు, నియామకాలు అంటాం. అలాంటిది కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర శాసనసభలో మంచి చర్చ జరిపి ఈ పదేళ్లలో ఏం జరిగిందో ప్రజలకు వివరించాల్సిన పాలక పక్షం మీనమేషాలు లెక్కిస్తే, మేమే ప్రతిపక్షం అని చెప్పుకున్న వాళ్లు సభ నుంచి పారిపోయారని దుయ్యబట్టారు.

ఐదురోజుల సభలో కృష్ణా జలాలు, హిల్ట్ భూములపై ప్రధానంగా చర్చ జరుగుతుంటే బీఆర్ఎస్ ఎందుకు తోకముడుచుకు పారిపోయిందని రఘునందన్ రావు ప్రశ్నించారు. సభలో బీజేపీ సభ్యుల సంఖ్య తక్కువగానే ఉన్నాం. ఉన్న ఎనిమిది మంది మా సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ కార్నర్ చేసేందుకు గట్టిగా కొట్లాడారన్నారు. ఎంత మందిమి ఉన్నామన్నది కాదు పాలక పక్షాన్ని ఎలా నిలదీశామన్నదే ముఖ్యం అన్నారు. ఎంఐఎం అధికారంలో ఎవరుంటే వారికి తొత్తులుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు అని ప్రజాసమస్యలపై పోరాడాల్సి వస్తే కేవలం బీజేపీ సభ్యులు మాత్రమే ప్రజా గొంతుకగా నిలబడ్డారని ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. భవిష్యత్ లో ప్రతిపక్షమైనా పాలక పక్షమైనా మాకే అవకాశం ఇవ్వాలని కోరారు.

# అజారుద్దీన్ సేఫ్

## ఖాళీ అయిన ఎమ్మెల్సీ నుండి బరిలోకి?



**హైదరాబాద్, మహా:** కవిత రాజీనామాతో నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానం ఖాళీ కాగా, త్వరలోనే నిజామాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఉప ఎన్నికలో ప్రస్తుత మంత్రి అజారుద్దీన్ పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. అజారుద్దీన్ ను గవర్నర్ కోటాలో ఎంపిక చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా... సుప్రీంకోర్టులో కేసు కారణంగా ఇంకా ఆమోదం లభించలేదు. జూబ్లీహిల్స్ ఎన్నిక సమయంలో ఏ సభలోనూ సభ్యుడు కాకపోయినా..అజారుద్దీన్ మంత్రి అయ్యారు. ఆరు నెలల్లోగా చట్ట సభకు ఎంపిక కావాల్సి ఉంది. ఇప్పటికే రెండు నెలల సమయం పూర్తయింది. త్వరలో ఖాళీ అయ్యే ఇతర ఎమ్మెల్సీ స్థానాలు కూడా లేవు. ఈ నేపథ్యంలో ఇందూరు స్థానికసంస్థల ఎమ్మెల్సీ తప్ప అజారుద్దీన్ ను కాపాడేందుకు మరో ప్రత్యామ్నాయం లేదు. త్వరలో నిజామాబాద్ కార్పోరేషన్ తో పాటు మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో మెజారిటీ స్థానాలు సాధించి.. ఎమ్మెల్సీని కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ డిసైడైంది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగితే అవి కూడా జతకానున్నాయి. కవిత రాజీనామాతో అజారుద్దీన్ సేఫ్ కానున్నారు. ఇందూరు నేతలు అజారుద్దీన్ కు ఏ మాత్రం సహకరిస్తారో చూడాలి. నిజామాబాద్ నుండి షబ్బీర్ అలీ, ఇరావత్రి అనిల్ లాంటి నేతలు ఆశిస్తున్నా.. రాష్ట్రంలోని రాజకీయ పరిణామాలు, త్వరలో జరగనున్న జీహెచ్ఎంసి ఎన్నికల నేపథ్యంలో అజారుద్దీన్ కొనసాగింపుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతు పలికే అవకాశాలున్నాయి. హైకమాండ్ కూడా అజారుద్దీన్ కొనసాగింపుకు సానుకూలంగా ఉంది.

## హైదరాబాద్ గచ్చిబౌలిలో

# డ్రగ్స్ పార్టీ క్రాక్‌డౌన్

**.. 12 మంది అరెస్ట్**

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని కోవ్ స్టే హోటల్‌లో డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు. సైబరాబాద్ పోలీసులు, ఈగల్ ఫోర్స్ బృందం సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పార్టీలో పాల్గొన్న 12 మందిని అరెస్ట్ చేశారు. హోటల్ మేనేజ్‌మెంట్‌లో కీలక స్థానాల్లో పనిచేస్తున్న యువకులు రీయూనియన్ పేరుతో ఈ ప్రైవేట్ డ్రగ్స్ పార్టీ నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పోలీసులు నిర్వహించిన డ్రగ్ టెస్టుల్లో మేగేందర్, తేజేశ్వర్, రవి, సాయి ప్రసాద్, రమేశ్ అనే ఐదుగురు డ్రగ్స్ తీసుకున్నట్టు నిర్ధారణ అయింది. అరెస్టయిన వారిలో పోలీస్ శాఖకు చెందిన ఒక ఏఆర్ కానిస్టేబుల్ కూడా ఉన్నట్లు సమాచారం. దీనిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 41/2026 కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ కొనసాగిస్తున్నారు. హైదరాబాద్‌లో డ్రగ్స్ వాడకం, పార్టీలపై పోలీసులు కొనసాగిస్తున్న క్రాక్‌డౌన్‌లో ఇది మరో కీలక ఘటనగా మారింది.



# ముగ్గురు మంత్రులు.. 30% కమిషన్లు

**ఖమ్మం పర్యటనలో కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖమ్మంలో నిర్వహించిన సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత సర్పంచ్ ఎన్నికలు జరిగాయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం సర్పంచ్‌లను బీఆర్ఎస్ గెలుచుకుందని గుర్తు చేశారు. 420 హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఒక మంత్రి కార్పొరేటర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్పించే పనిలో ఉన్నారని ఆరోపించారు.

# గ్రీన్ ల్యాండ్ పై అమెరికా కన్ను

- త్వరలో అంటూ ట్రంప్ సన్నిహితుల పోస్టులు
- వ్యూహాత్మక ఖనిజాలతో ఉన్న ఆర్కిటిక్ దీవి
- ట్రంప్ వ్యాఖ్యలపై ఐరోపా దేశాల ఆగ్రహం

**మహా :** గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని, అది తమ జాతీయ భద్రతకు అవసరమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పునరుద్ఘాటించింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని వాడే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు. గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమని అధ్యక్షుడు భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్లడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు. వెనిజులా నేత నికోలస్ మదురోను సైనిక ఆపరేషన్ ద్వారా అమెరికా కస్టడీలోకి తీసుకున్నారు. అప్పటినుంచి గ్రీన్‌లాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. ఇంకో 20 రోజుల్లో మాట్లాడదామంటూ ట్రంప్ వ్యాఖ్యలు చేయడం, గతంలో ఆయన ప్రభుత్వంలో పనిచేసిన కేటీ మిల్లర్ 'త్వరలో' అనే పోస్టు పెట్టడం కలకలం రేపుతున్నాయి. దీంతో ఈ ద్వీపాన్ని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందనే భయాలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలను ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. వ్యూహాత్మక, ఖనిజాలతో నిండి ఉన్న ఈ ఆర్కిటిక్ ద్వీపంపై హక్కు అక్కడి ప్రజలకే ఉంటుందని మద్దతుగా నిలుస్తున్నాయి.



## సేంద్రియ వ్యవసాయంలో ద్రావణాలు కషాయాల తయారీపై రైతులకు అవగాహన

**హుజూర్ నగర్ మహా** సూర్యాపేట జిల్లా గరిడే పల్లి కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి లో నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (యన్ ఏ ఏ ఆర్ ఎం), రాజేంద్రనగర్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న సేంద్రియ వ్యవసాయ శిక్షణ కార్యక్రమం మూడవ రోజులో సందర్భంగా కేవీకే గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త ఏ. కిరణ్ వివిధ పంటల్లో వాడవలసిన సేంద్రియ ద్రావణాలు, కషాయాల తయారీ విధానం,వాటి వినియోగ పద్ధతులపై రైతులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. సేంద్రియ వ్యవసాయంలో ఈ ద్రావణాలు పంటల పెరుగుదలకు, పురుగు మరియు రోగ నియంత్రణకు ఎంతో ఉపయోగకరమని ఆయన వివరించారు.అనంతరం రిటైర్డ్ శాస్త్రవేత్త బి.లవకుమార్ సేంద్రియ వ్యవసాయంలో సమగ్ర వ్యవసాయ పద్ధతులు,పంటలతో పాటు పశుపోషణ, సహజ వనరుల వినియోగం ద్వారా రైతుల ఆదాయం ఎలా పెంచుకోవచ్చో వివరించారు.తదుపరి డాక్టర్ పి. అక్షిత్ సాయి ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న వివిధ పథకాలు, సబ్సిడీలు, వాటిని పొందేందుకు అవసరమైన అర్హతలు మరియు దరఖాస్తు విధానాన్ని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు ఏ. కిరణ్, పి. అక్షిత్ సాయిలతో పాటు సుమారు 50 మంది రైతులు పాల్గొన్నారు



## జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్ తేజస్ నంద్ లాల్

**సూర్యాపేట జిల్లా మహా** సూర్యాపేట జిల్లా కోర్టు భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ జడ్జి) లక్ష్మి శారద ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించుకున్నారు. జిల్లా కలెక్టర్ జడ్జి కు పూల మొక్కను అందజేసి అభివృద్ధి అలాగే పాలనలో న్యాయ విభాగం సహకారంపై సంతోషం వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది

- వచ్చేఏప్రిల్ లో మరో విడత,రానున్న రెండు సంవత్సరాలలో రెండు విడతలు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం
- సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ రామస్వామి గుట్ట వద్ద చేపట్టిన మోడల్ ఇందిరమ్మ హౌసింగ్ కాలనీనిర్మాణాలను ఈ మార్చి 31లోగా పూర్తి చేస్తాం
- రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఇండ్ల నిర్మాణంతో పాటు పాఠశాల అంగన్వాడి,హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ వంటి మౌలిక సదుపాయాలన్ని కల్పిస్తా
- హౌసింగ్ కాలనీ పూర్తికి ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు పూర్తి సహకారం అందిస్తాం
- రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా మహా** ఈ ఏప్రిల్ లో మరో విడత, రానున్న 2 సంవత్సరాలలో 2 విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పేదవాడికి పూర్తి భద్రత, భరోసా,ధైర్యాన్ని ఇచ్చే కార్యక్రమమే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమమని ఆయన అన్నారు. బుధవారం ఆయన సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం సమీపంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో గృహ నిర్మాణాలను పరిశీలించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొడితే ఆ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి విడతన 22500 కోట్ల రూపాయలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 3500 చొప్పున 4 లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని తెలిపారు. రాజకీయాల కతీతంగా కులం, మతం, వర్గం పేరు అడగకుండా అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని చెప్పారు. ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్లు కట్టిస్తున్నామని,ఇండ్లునిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇటీవల అసెంబ్లీలో తమ ఎమ్మెల్యేలతో పాటు, ఇతర పార్టీ ఎమ్మెల్యేలు కూడా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతున్నారని,అలాగే గతంలో గృహ జ్యోతి కింద మంజూరు చేసిన ఇండ్లను పూర్తి చేయాలని ఇతర పార్టీ ల ఎం ఎల్ ఏ ఏ లు కోరారని,వాటిని కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరం కడితే కమిషన్ వస్తుందని ఆలోచించింది తప్ప పేద వాడికి ఇండ్లు కట్టించలేదన్నారు. అంతేకాక గృహ నిర్మాణ శాఖను అస్తవ్యస్తం చేసిందని అన్నారు. హుజూర్ నగర్ లో చేపట్టిన 2160 ఇందిరమ్మ హౌసింగ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలిపారు. హుజూర్ నగర్ రామస్వామి గుట్ట లో చేపట్టిన ఇల్లన్నింటిని ఈ మార్చి 31 నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆదేశం ఇచ్చామని, గృహ నిర్మాణ పాలసీ ప్రకారం బహు పేదల నుండి ఇండ్లకు దరఖాస్తులను తీసుకొని మార్చి 31 లోపు వారికి ఇల్లు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. సంక్రాంతి లోపు లేదా ఈ నెలాఖరు నాటికి లబ్ధిదారులను గుర్తించి తుది జాబితా రూపొందించాలని చెప్పారు.హుజూర్ నగర్ లోని బడుగు, బలహీన వర్గాల పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అంతకు ముందు మంత్రి హుజూర్ నగర్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ లో ఇండ్ల నిర్మాణాల పై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,



గృహనిర్మాణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ తో సమీక్షించారు. ముందుగా మంత్రి ఇళ్ల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ మార్చి 31 నాటికి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.ఇంజనీరింగ్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి మిగిలిపోయిన పనులన్నింటిని గుర్తించి పనుల పూర్తికి ప్రతిపాదనలు పంపించాలని, గృహ నిర్మాణాలతోపాటు, రోడ్లు,విద్యుత్, తాగునీరు,వంటి మౌలిక సదుపాయాలన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. హుజూర్ నగర్ కాలనీ పూర్తికి ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించి ఎప్పటికప్పుడు పురోగతిని పరిశీలించి నిర్దేశించిన సమయంలోగా ఇళ్ల నిర్మాణం పూర్తిచేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మిగిలిపోయిన పనుల పూర్తికి అవసరమైన అంచనాలను రూపొందించి పంపిస్తే ఈ నెల 15లోగా అనుమతులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. అవసరమైతే పనులను విభజించి పూర్తి చేయాలన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీగా నిలుస్తుంది

**రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

2012లో తాను గృహ నిర్మాణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో హుజూర్ నగర్ హౌసింగ్ కాలనీ ని మంజూరు చేయించడం జరిగిందని,ప్రభుత్వ భూమి లేకపోయినప్పటికీ దేవాదాయ శాఖ భూమి సుమారు 115 ఎకరాలను సేకరించి ప్రభుత్వానికి నిధులు చెల్లించి పనులు ప్రారంభించామని,గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10సంవత్సరాలలో పూర్తిగా పనులు నిలిపివేసిందని, తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన, ప్రాధాన్య పథకాల కింద గృహ నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. హుజూర్ నగర్ ఇందిరమ్మ ఇండ్ల కాలనీ తెలంగాణలోనే కాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా నిరుపేదలకు మోడల్ హౌసింగ్ కాలనీగా నిలుస్తుందని తెలిపారు. హుజూర్నగర్ ఇందిరమ్మ కాలనీలో ఇళ్లకు మెరిట్ ఆధారంగా వెంటనే దరఖాస్తులను తీసుకోవాలని, నిరుపేదలు, ఇండ్లు లేని వారు,నూటికి నూరు శాతం అర్హత ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చేలా ఇందిరమ్మ ఇండ్ల నియమ, నిబంధనల ప్రకారం దరఖాస్తులు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ ను రాష్ట్ర ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. హుజూర్ నగర్ ఇందిరమ్మ కాలనీలో ఇండ్ల నిర్మాణంతో పాటు పాఠశాల అంగన్వాడి,హెల్త్ సెంటర్ కమ్యూనిటీ హాల్,ప్లే గ్రౌండ్ వంటి మౌలిక సదుపాయాలన్ని కల్పిస్తామని తెలిపారు హుజూర్నగర్ హౌసింగ్ కాలనీ పూర్తికి ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు పూర్తి సహకారం అందిస్తామని, నాణ్యతతో పనులు పూర్తి చేయాలని మంత్రి అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యంతో పాటు, ఇందిరమ్మండ్లకు మంచి పేరు ఉందని అన్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ త్వరలోనే సూర్యాపేట జిల్లా మఠంపల్లి కి రానున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సెక్రెటరీ గౌతం ,జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ,ఎస్పీ నరసింహ, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి సిద్దార్థ, ఆర్డీవో శ్రీనివాసులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.అంతకు ముందుమంత్రులు రామస్వామి గుట్ట ఇందిరమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ,సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను తనిఖీ చేశారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ మహా:** ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇసుక క్వారీ నిర్వహించాలని, అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి పరిధిలోని ఎల్ఎండి రిజర్వాయర్ జలాల నుండి పూడికతీత, పూడిక నుండి ఇసుక వేరు చేసే విధానాన్ని, ఇసుక క్వారీ నిర్వహణను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంతో కలిసి పరిశీలించారు. దిగువ మానేరు జలాశయంలో 0.3 టీఎంసీల సామర్థ్యంలో పేరుకుపోయిన పూడికను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఈమోట్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ పూడకతీత పనులను చేపట్టింది. పూడిక నుండి వచ్చిన ఇసుకను వేరు చేస్తూ టీజీఎండిసి పర్యవేక్షణలో వాణిజ్య అవసరాలకు విక్రయిస్తున్న విధానాన్ని కలెక్టర్, సిపి పరిశీలించారు. క్వారీ నుండి ఇసుక లోడింగ్, వేయింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రికార్డులు, వే బిల్లులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దిష్ట పరిమితికి మించి ఇసుక తరలించినా, కేటాయించిన వాహనాలు కాకుండా ఇతర వాహనాలు క్వారీలోకి వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి వాహనం



వివరాలు, లోడింగ్ పరిమితి, వేబిల్లులు వంటివి రికార్డు చేయాలని తెలిపారు. నిర్దిష్ట వేళల తర్వాత ఇసుక లోడింగ్ చేయరాదని అన్నారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ లోడింగ్ వేయింగ్ సమయంలో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలని అన్నారు. సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఇసుక కేటాయింపు ఉండాలని, తనిఖీల్లో అక్రమాలు బయటపడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఎండిసి ప్రాజెక్ట్ ఆఫీసర్ వినయ్ కుమార్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డిఈఈ శ్రీనివాస్, ఏఈఈ సంజన, ఏఈ వంశీధర్ తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలను పరిష్కరించాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని**






**సూర్యాపేట జిల్లా మహా** మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ జాబితా మున్సిపల్ ఎన్నికల సంసిద్ధతపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరయ్యారు మున్సిపల్ ఓటర్ జాబితాపై అభ్యంతరాలు,ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఓటర్ జాబితా తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లు, అధికారులతో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, హైదరాబాద్ నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు తో కలిసి కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ జిల్లాల వారీగా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించి మాట్లాడుతూ, ఈ నెల 12 వ తేదీ న వార్డుల వారిగా ఫోటో ఎలక్ట రోల్స్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలను ప్రచురిస్తామని తెలిపారు 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలను ప్రచురించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టరోల్స్ ప్రచురిస్తామని వెల్లడించారు అభ్యంతరాలు,ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. 2025 సంవత్సరానికి సంబంధించి 3వ సప్లిమెంటరీ ఓటరు జాబితా నవంబర్ 15వ తేదీన విడుదలైందని, దాని ప్రకారం పట్టణాలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా జనవరి 1వ తేదీన విడుదల చేశామని తెలిపారు. అవసరమున్న అన్నిచోట్లా వెబ్ కాస్టింగ్ కు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమీషనర్ అన్నారు. మ్యాపింగ్ చేసేటప్పుడు బౌండరీ పరిధిలో కొన్ని తప్పిదాలు జరిగాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యను పరిష్కరిస్తాం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ, జిల్లాలో వార్డు పరిధిలో మ్యాపింగ్ చేసేటప్పుడు బౌండరీ పరిధిలో కొన్ని తప్పిదాలు జరిగాయని ,వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మున్సిపల్ కమీషనర్లు హనుమంత్ రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మున్వర్ అలీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పన

**ఏటిసికి త్రాగునీటి సరఫరా టాయిలెట్స్ రవాణా సదుపాయం కల్పనకు నిధులు మంజూరు చేసిన మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హుజూర్ నగర్ మహా** యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, ఐటిఐ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని బుధవారం మంత్రి పర్యవేక్షించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటీసీ ద్వారా అందించే శిక్షణలో ఆటోమేషన్, రొబోటిక్స్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 3డి లెజర్ ప్రింటింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ లాంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని 202526 సంవత్సరం లో 172మంది విద్యార్థులు శిక్షణ తీసుకుంటున్నారని వారందరికీ నైపుణ్యాలు నేర్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రోబోటిక్స్ లో శిక్షణ తీసుకుంటున్న లింగగిరి గ్రామానికి చెందిన శ్రీలత, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ లో శిక్షణ తీసుకుంటున్న రాయని గూడెం గ్రామానికి చెందిన ఉషారాణి, శ్రావణి లతో మాట్లాడినారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో శిక్షణ



తీసుకుంటున్న ప్రతి ఒక్కరికి శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగం కల్పించేందుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో త్రాగునీటి వసతి,టాయిలెట్స్ ఏర్పాటు, రవాణా సదుపాయం కల్పించేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని మంత్రి ప్రకటించారు.అనంతరం 6 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి నాణ్యత పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసి ,జూన్ నాటికి తరగతి గదులు నిర్వహించేలా అందుబాటులోకి తీసుకొని రావాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ, ఏటీసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మ్‌డ్ డిఎస్పీ నరసింహ చారికి రాష్ట్ర స్థాయి పోలీస్ సేవా పతకం

**అభినందించిన జిల్లా ఎస్పి నరసింహ**

**సూర్యాపేట జిల్లా మహా** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ ఉద్యోగుల ప్రతిభ అవార్డు ప్రకటించడం జరిగింది. సూర్యాపేట జిల్లా పోలీస్ ఆర్మ్‌డ్ విభాగం నందు పని చేస్తున్న డిఎస్పీ నరసింహ చారి కి పోలీస్ సేవా పతకం లభించినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ని మర్యాదపూర్వకంగా కలిశారు, ఎస్పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# బోరబండలో డీఎల్ఎస్ఏ ఆధ్వర్యంలో హాస్టల్ తనిఖీ & డ్రగ్ అవగాహన కార్యక్రమం






**మహా:** బుధవారం ఉదయం బోరబండ ప్రాంతంలో ఉన్న *తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ స్కూల్ & జూనియర్ కాలేజ్ (బాయ్స్ హాస్టల్)*తో పాటు నాట్కో స్కూల్ మరియు నాట్కో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్లను తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (DLSA) సభ్యులు డాక్టర్ రామకృష్ణ చౌదరి కోడూరి సందర్శించారు. మొదటిగా బాలుర హాస్టల్‌ను సందర్శించిన డీఎల్ఎస్ఏ సభ్యులు, హాస్టల్‌లోని వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, భద్రతా ఏర్పాట్లు పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట తగిన సూచనలు సంబంధిత అధికారులకు చేశారు. అనంతరం నాట్కో స్కూల్ మరియు నాట్కో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్లో విద్యార్థులకు డ్రగ్ అభ్యాసం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల ఆరోగ్యం, చదువు, భవిష్యత్ ఎలా దెబ్బతింటాయో వివరించి, డ్రగ్ ఫ్రీ క్యాంపస్ సాధనలో విద్యార్థుల పాత్ర కీలకమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నాట్కో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీమతి మహాలక్ష్మి గారు, హైదరాబాద్ విద్యాశాఖకు చెందిన ఏవో శ్రీ కె. సువర్ణలత, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎల్ఎస్ఏ అధికారులు మాట్లాడుతూ, "విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయం, చట్టపరమైన అవగాహన కల్పించడం లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రధాన లక్ష్యం. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. ఏవైనా సమస్యలు ఎదురైతే డీఎల్ఎస్ఏను సంప్రదించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో న్యాయ అవగాహనతో పాటు డ్రగ్ వ్యతిరేక సందేశం బలంగా చేరిందని నిర్వాహకులు తెలిపారు.

# కిషన్‌బాగ్‌లో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం




**మహా:** బుధవారం ఉదయం కిషన్‌బాగ్ గౌడ్స్ బాయ్స్ అండ్ గర్ల్స్ హై స్కూల్, దరాఖీ భవనంలో మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం పాఠశాల హెడ్‌మాస్టర్ శివరామ్ ప్రసాద్ గారి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవల సంస్థ సభ్యులు డా. రామకృష్ణ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల వలన విద్యార్థుల భవిష్యత్ నాశనం అవుతుందని, ఆరోగ్య సమస్యలతో పాటు నేర జీవితానికి దారితీసే ప్రమాదం ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగంపై ఉన్న చట్టాలు, వాటి వల్ల కలిగే న్యాయపరమైన శిక్షలు, అలాగే వాటి నుంచి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంగా వివరించారు. డా. రామకృష్ణ చౌదరి గారు చేసిన విశదమైన ప్రసంగాన్ని అఫ్రా జాబీన్ టీచర్ గారు ఉర్దూ భాషలోకి అనువదించి, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా డా. రామకృష్ణ చౌదరి గారు ఇచ్చిన విలువైన సూచనలను విద్యార్థులు శ్రద్ధగా విని, వాటిని ఆచరణలో పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శివరామ్ ప్రసాద్ గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై స్పష్టమైన అవగాహన కల్పించడంలో విజయవంతమైందని ఉపాధ్యాయులు తెలిపారు.





## పెళ్లి చేసుకుంటానని చెప్తోన్న బ్యూటీ..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్‌కు 38 ఏళ్లు. ఇప్పటికీ తన ఫోకస్ అంతా సినిమాలపైనే తప్ప పెళ్లిగురించి ఆలోచించడమే లేదు. అయితే కొంతకాలంగా రచయిత రాహుల్ మోదీతో ప్రేమాయణం నడుపుతోంది. తాజాగా తన పెళ్లి గురించి స్పందించింది.

### పెళ్లి చేసుకుంటా..

సోషల్ మీడియాలో జ్యువెలరీ బ్రాండ్ ప్రమోషన్స్ చేసింది శ్రద్ధా కపూర్. ఈ మేరకు ఓ యాడ్ వీడియో పోస్ట్ చేసింది. అందులో లవ్- బ్రేకప్ గురించి మాట్లాడింది. ఇది చూసిన నెటిజన్లు.. మీ పెళ్లి సంగతేంటి? అని ప్రశ్నిస్తున్నారు. దానికి హీరోయిన్ స్పందిస్తూ... నేను కూడా పెళ్లి చేసుకుంటా అని రిప్లై ఇచ్చింది. అది చూసి ఆశ్చర్యపోయిన అభిమానులు.. పెళ్లెప్పుడు? అని ఆరా తీస్తున్నారు.

### సినిమా

శ్రద్ధా సినిమాల విషయానికి వస్తే.. ఈమె చివరగా స్త్రీ 2 సినిమాలో నటించింది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం శ్రద్ధా.. తుంబాడ్ సినిమా ప్రీక్వెల్ పహడ్‌పాంగిర మూవలో నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే స్త్రీ 3, భేడియా 2 మూవీస్‌లోనూ యాక్ట్ చేయనుంది. ప్రస్తుతం ఈతా సినిమాలో యాక్ట్ చేస్తోంది.

## కాజల్ బ్యూటీ సీక్రెట్ ఇదే..

అందం ఆనందం.. ఆనందమే మకరందం అన్నారో మహాకవి. సినీతారలకు, ముఖ్యంగా హీరోయిన్లకు ఇది వర్తిస్తుంది. వారికి అదృష్టం, అభినయంతోపాటు తళతళ మెరిసే మేని అందం కూడా చాలా అవసరం. అది ఉంటే వయసు గురించి గుర్తుకురాదు. హీరోయిన్ కాజల్ అగర్వాల్ కూడా అదే అంటోంది. ఎందుకంటే పెళ్లి, బాబు అంటూ సంసార జీవితంలో మునిగిన కాజల్.. సినీజీవితాన్ని కూడా సమపాళ్లలో అనుభవిస్తోంది. కథానాయికగా చందమామగా అలరించినా, మగధీరతో అభినయించినా.. అందాలు ఆరబోసినా ఆమెకే చెల్లింది. పాన్ ఇండియా హీరోయిన్‌గా అలరిస్తున్న కాజల్ అగర్వాల్‌కు ఇటీవల దక్షిణాదిలో అవకాశాలు లేకపోయినా బాలీవుడ్‌లో బాగానే ఉన్నాయి. అక్కడ రామాయణం సినిమాలో మండోదరిగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే ది ఇండియా స్టోరీ అనే మరో మూవీలోనూ హీరోయిన్‌గా నటిస్తోందట! ఇప్పటికీ మిలమిల మెరిసిపోతున్న కాజల్ తన సౌందర్య రహస్యం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ఇప్పుడు తన వయసు 40 ఏళ్లని.. సౌందర్యానికి కారణం వర్కవుట్స్, యోగా అంది. తాను నిత్యం వర్కవుట్స్ చేయడంతో పాటు మంచి పోషకాహారం తీసుకుంటానంది.ముఖ్యంగా ఆకుకూరలు, పళ్లరసాలు తీసుకుంటానని పేర్కొంది. కాయగూరల్లో ఉండే పౌష్టికాహారాలు, కొబ్బరి నీళ్లు, పళ్లరసాల్లో ఉండే ప్రకృతి సిద్ధమైన తీపి ద్వారా వెంటనే సత్ఫలితాలు అందుతాయని తెలిపింది. అందువల్ల తాను వయసు గురించి ఆలోచించనని పేర్కొంది.

## ఇద్దరు పిల్లల తల్లిని..

తక్కువకాలంలో స్టార్‌డమ్ సంపాదించుకున్న హీరోయిన్లలో శ్రీలీల ఒకరు. క్యూట్ ఫేస్‌తో, అమాయకపు చిరునవ్వుతో అందరినీ బుట్టలో వేసుకున్న ఈ బ్యూటీ టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా అంతటా సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఆమె హీరోయిన్‌గా నటించిన 'పరాశక్తి' మూవీ సంక్రాంతి పండక్కి (జనవరి 10న) విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ తమిళ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓ ఆసక్తికర విషయాన్ని చెప్పుకొచ్చింది.

### మాటలు రావు


తను ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకున్న విషయం గురించి తొలిసారి స్పందించింది. శ్రీలీల మాట్లాడుతూ.. పిల్లల ప్రస్తావన వస్తే నాకు మాటలు రావు. వాళ్లు నాతో ఉంటే బాగుండేదనిపిస్తుంది. నాతో కలిసుండకపోయినా నేను వారిని బాగా చూసుకుంటున్నాను. కిస్ (2019) అనే కన్నడ మూవీ సమయంలో దర్శకుడు నన్ను ఓ ఆశ్రమానికి తీసుకెళ్లాడు. అక్కడే ఈ పిల్లలు ఉండేవారు.


### రహస్యంగానే..

మేము ఫోన్‌లో మాట్లాడేవాళ్లం. వీలు దొరికినప్పుడల్లా అక్కడికి వెళ్లేదాన్ని. కానీ, ఈ విషయాన్ని నేను చాలాకాలం రహస్యంగా ఉంచాను. అయితే ఆ ఆశ్రమం వాళ్లు దీన్ని గోప్యంగా ఉంచడం దేనికి? మీరు బయటకు చెప్తేనే మిమ్మల్ని చూసి ఇంకో నలుగురైనా ముందుకొస్తారు అన్నారు. నిజమే కదా అనిపించింది. నేనేదో గొప్ప చేశానని చెప్పడం లేదు కానీ జనాలు కూడా ఆ దిశగా ఆలోచిస్తే బాగుంటుంది.

### అమ్మ ప్రేమ పంచుతున్నా..

అయితే ఈ జనరేషన్‌కు నాలాంటివాళ్లు నచ్చకపోవచ్చు. నేను మంచి గర్ల్‌ఫ్రెండ్ కాకపోవచ్చేమో! అయినా సరే.. నా తల్లి నన్నెంతగా ప్రేమిస్తుందో.. అదే ప్రేమను ఆ పిల్లలకు పంచుతున్నాను అని చెప్పుకొచ్చింది. కాగా శ్రీలీల 2022లో గురు, శోభిత అని ఇద్దరు దివ్యాంగులను దత్తత తీసుకుంది. 2025లో తన బర్త్‌డేకు ముందు ఓ పసిపాపను దత్తత తీసుకున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఆ చిన్నారి తన మేనకోడలు అని శ్రీలీల క్లారిటీ ఇచ్చింది.








## హైకోర్టులో చిరు, ప్రభాస్ నిర్మాతలకు ఊరట

మెగాస్టార్ చిరంజీవి 'మనశంకర్ వరప్రసాద్ గారు', ప్రభాస్ 'ది రాజాసాబ్' సినిమాల నిర్మాతలకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. టికెట్ రేట్లను పెంచాలంటూ సినీ నిర్మాతలు చేసిన వినతులపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా హోం శాఖ ముఖ్యకార్యదర్శిని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సంక్రాంతికి విడుదల కానున్న తమ సినిమాలకు సంబంధించిన టికెట్ల రేట్లను పెంచుకునేలా అనుమతి ఇవ్వాలంటూ రాజాసాబ్, మనశంకర్ వరప్రసాద్ గారు చిత్రాల నిర్మాతలు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. టికెట్ ధరల పెంపు తోపాటు ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. 'రాజాసాబ్' చిత్ర నిర్మాతల తరపున సీనియర్ కౌన్సిల్ అవినాష్ దేశాయి వాదనలు వినిపించారు. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలు ఈ సినిమాలకు వర్తించవని, టికెట్ ధరల పెంపుకు అనుమతి ఇవ్వాలని కోర్టును కోరారు. గతంలో సింగిల్ బెంచ్, హోమ్ సెక్రటరీకి ఎలాంటి సినిమాలకైనా టికెట్ ధరల పెంపు మెమో జారీ చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై 'రాజాసాబ్', 'మన శంకర్ వరప్రసాద్' నిర్మాతలు అప్పీల్ చేశారు. "మేము ఇప్పటికే హోమ్ సెక్రటరీకి టికెట్ ధరల పెంపు కోసం అభ్యర్థన చేశాం. కానీ సింగిల్ జడ్జ్ ఆదేశాల వల్ల ఆయన నిర్ణయం తీసుకోలేకపోతున్నారు" అని నిర్మాతల న్యాయవాది వాదించారు. సింగిల్ జడ్జ్ ఆదేశాలు మూడు సినిమాలు 'పుష్ప 2', 'ఓజీ', 'అఖండ 2', గేమ్ ఛేంజర్ టికెట్ ధరల విషయంలోనే దృష్టిలో పెట్టుకుని ఇచ్చినవని, అవి 'రాజాసాబ్', 'మన శంకర్ వరప్రసాద్'కు ఎలా వర్తిస్తాయని న్యాయవాది ప్రశ్నించారు. పిటిషనర్ వాదనలు విన్న ధర్మాసనం.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును పుష్ప 2, ఓజీ, గేమ్ చెంజర్, అఖండ2 చిత్రాలకు మాత్రమే పరిమితం చేస్తూ.. నిర్మాతల వినతులపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా హోం శాఖ ముఖ్యకార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది.



## ఏఐ కాన్సెప్ట్ పై తీసినమూవీ.. ఉచితంగా స్ట్రీమింగ్

ఓటీటీలోకి ఎప్పటికప్పుడు కొత్త సినిమాలు వస్తుంటాయి. ఈ వారం కూడా అఖండ 2, అయలాన్, దే దే ప్యార్ దే 2, వెపన్స్, మాస్క్, ప్రీడేటర్ బ్యాడ్ ల్యాండ్స్ లాంటి స్ట్రెయిట్, డబ్బింగ్ మూవీస్ స్ట్రీమింగ్ కానున్నాయి. ఇప్పుడు వీటికి తోడుగా ఓ హాలీవుడ్ మూవీ తెలుగు డబ్బింగ్ కూడా సడన్‌గా అందుబాటులోకి వచ్చింది. ఇంతకీ ఏంటా సినిమా? ఎందులో చూడొచ్చు? హాలీవుడ్ సినిమాలు చూసేవాళ్లకు 'ట్రాన్' ఫ్రాంచైజీ గురించి తెలిసే ఉంటుంది. 1982లో మొదటగా 'ట్రాన్' మూవీ వచ్చింది. 2010లో 'ట్రాన్: లెగసీ' పేరుతో మరో సినిమా రిలీజైంది. గతేడాది అక్టోబరులో 'ట్రాన్: ఏరిస్' పేరుతో మూడోది ప్రేక్షకుల ముందుకొచ్చింది. వీటిలో స్టోరీ పరంగా పెద్దగా మెరుపులేం లేనప్పటికీ విజువల్ వండర్ అనేలా సీన్స్ ఉంటాయి. మూడో పార్ట్.. గత నెలలోనే అమెజాన్ ప్రైమ్‌లోకి అద్దె విధానంలో అందుబాటులోకి వచ్చింది. కానీ ఇప్పుడు హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. తెలుగు, తమిళ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ఉచితంగానే చూడొచ్చు.

ఈ సినిమాలో ఏఐ అనేది మంచిదా కాదా అనే అంశాన్ని చర్చించడం విశేషం. 'ట్రాన్: ఏరిస్' విషయానికొస్తే.. ఎన్‌కామ్, డీలింగర్ అనే రెండు కంపెనీలు ఉంటాయి. వీళ్లు ఏఐ(కృత్రిమ మేధ) టెక్నాలజీ ఉపయోగించి ఒకరు ప్రజలకు మంచి చేయాలనుకుంటారు. మరొకరు ఆర్మీ, సైనికులని తయారు చేయాలనుకుంటారు. అయితే ఏఐ ఉపయోగించి ఓ సైనికుడిని తయారు చేస్తారు. అతడే ఏరిస్. మంచి కోసం ప్రాణాలకు తెగించే సైనికుడు. ఇతడి నాశనమైపోయినా సరే మరోదాన్ని సృష్టించుకోవచ్చు. అయితే ఏరిస్‌కి మనిషిలా బతకాలనే కోరిక పుడుతుంది. ఎమోషన్స్ వస్తాయి. అలాంటి టైంలో ఓ దాని గురించి వెతుకుతుంటాడు. అలానే ఈ రెండు కంపెనీలకు ఓ ప్రోగ్రామ్, ఆల్గారిథమ్ కూడా కావాల్సి వస్తుంది. ఇంతకీ అవేంటి? చివరకు ఏమైందనేదే మిగతా స్టోరీ. స్టోరీతో పనిలేదు విజువల్స్ బాగుంటే చాలానుకుంటే దీన్ని చూడొచ్చు.

EDITOR, PRINTER,PUBLISHER AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, PRINTED AT 19-12-458, BAIRAGIPATTEDA, TIRUPATHI - 517501, A.P., REGD NO : APTEL/2014/58382. PH NO : 6300992296, Email : mahapathrika2003@gmail.com.
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. Corporate Office : 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana, IN - 500034